

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 64 | కర్నూలు | ఆదివారం 12-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



# బాలిక హత్యపై చంద్రబాబు సీరియస్

## ఉన్మాదులను వదిలిపెట్టేది లేదని హెచ్చరిక



అమరావతి,ఏప్రిల్11(శ్రీచక్ర) : కడప జిల్లాలో జరిగిన దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి విషయాల్లో నిందితులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. ఖాజీపేట ప్రాంతంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్య ఘటనపై సీఎం సీరియస్ అయ్యారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆడబిడ్డల భద్రత విషయం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.కడప జిల్లా ఖాజీపేటలో రామకీర్తనను(17) వెంకటేశ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. కొంత కాలంగా ప్రేమించాలంటూ బాలికను వేధింపులకు గురిచేశాడు వెంకటేష్. అందుకు బాలిక నిరాకరించడంతో కోపంతో ఊగిపోయిన ప్రేమోన్మాది.. శుక్రవారం బాలిక ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఆమె ఒంటిరిగా ఉంది. దీంతో తనను ప్రేమించాలని బలవంతం చేశాడు వెంకటేశ్. అందుకు కీర్తన నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక గొంతు కోశాడు ఉన్మాది. పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రులు తిరిగి వచ్చి చూడగా కూతురు రక్తపుమడుగులో పడి ఉంది. దీంతో హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక చనిపోయింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

## ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
## కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్
## శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్11(శ్రీచక్ర) పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా



చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# నాదెండ్ల భాస్కర రావు క్షేమం

## ఆయన ఆరోగ్యంపై పుకార్లు వద్దు
## మంత్రి మనోహర్ కార్యాలయం ప్రకటన



అమరావతి,ఏప్రిల్11(శ్రీచక్ర) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు ఆరోగ్యంగానే ఉన్నట్లు ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. భాస్కర్ రావు ఆరోగ్యం సరిగా లేదని, ఆస్పత్రిలో ఉన్నారంటూ ప్రసారమాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. దయచేసి అలాంటి వార్తలు ప్రసారం చేయొద్దని కోరింది.అయితే మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత 10 రోజులుగా ఆసుపత్రిలోనే మాజీ సీఎం ఉన్నారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలు తీవ్రమవడంతో వైద్యులు ఆయన్ను ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నారు. మల్టిపుల్ ఆర్గాన్స్ దెబ్బతినడం, డయాలసిస్ కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం వచ్చింది. అయితే ఇదంతా అబద్దమని ప్రకటన విడుదల చేశారు.

# జ్యోతిరావు పూలే జయంతి

## ఘనంగా నివాళి అర్పించిన చంద్రబాబు, మంత్రులు

అమరావతి,ఏప్రిల్11(శ్రీచక్ర) మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఘన నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మంత్రి లోకేశ్ కొనియాడారు. ఆ మహాత్ముని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి పోస్ట్ చేశారు.'మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశాబ్ది జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన



మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రి సవిత అన్నారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే లక్ష్య సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

## సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం

అమరావతి,ఏప్రిల్11(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది, కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6-9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

విశాఖపట్నం,ఏప్రిల్11(శ్రీచక్ర) : చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.




# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

## అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
## బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

కోల్‌కతా,ఏప్రిల్11(శ్రీచక్ర) పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.



# సంపాదకీయం

## అన్ని రంగాలపై యుద్ధప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు.అవి గ్లోబల్ సప్లై చైన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది.మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు.ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయు ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్ముజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్మెంట్ టీమ్లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు.హోర్ముజ్? జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది.

# 111 మంది రైతులకు డీ–నోటిఫై పత్రాలు

<u>కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ</u>
<u>దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం</u>
<u>నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్ ఫలితం</u>
<u>చుక్కల, 22ఏ భూముల సమస్యలకు క్లియర్ గ్రీన్ సిగ్నల్</u>
<u>'మీ భూమి -మీ హక్కు' లక్ష్యంతో ముందుకు జిల్లా యంత్రాంగం</u>
<u>ప్రతి 15 రోజులకు భూ సమస్యల పరిష్కారం - కలెక్టర్ హామీ</u>
<u>పారదర్శకంగా డీ-నోటిఫికేషన్ ప్రక్రియ</u>
<u>రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం</u>
<u>- జిల్లా పరిపాలనకు ప్రజల ప్రశంసలు</u>





నంద్యాల, ఏప్రిల్ 11 (శ్రీచక్ర): జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న చుక్కల భూములు, 22ఏ–1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ–నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.×పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం×జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు.×పారదర్శకత ? అవినీతి నిరోధం×డీ–నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు.×రైతుల సంతృప్తి×ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.×భవిష్యత్ లక్ష్యాలు×మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ–సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి ? మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ–నోటిఫై పత్రాలు అందచేశారు.

## లాడ్జి నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి-కుఢా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మంత్రాలయం ,ఏప్రిల్ 11,(శ్రీచక్ర) : మంత్రాలయం లోని లాడ్జి నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ,లేకపోతేచాలా ఇబ్బందులుపడుతారనిజిల్లా కుఢాచైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంఆకస్మికంగా స్థానికంగా జరుగుతున్న వాణిజ్య కార్యకలాపాలకు, గృహ నిర్మాణాల పేరుతో చేపట్టిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయంలో దాదాపు 70 శాతం కుఢా అనుమతి తో లాడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయని మరికొందరు కూఢా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని లాడ్జి యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని ప్రయత్నించిన వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ లేఔట్లకు ఎల్ ఆర్ఎస్ కుఢా అనుమతి వస్తుందని చెప్పారు. . మంత్రాలయంలో అనుమతులు లేకుండా చాలా హోం స్టే లు, లాడ్జీల నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వ అనుమతి పొందాలని లేని పక్షంలో వాటిని నిలిపివేసే వరకు పరిస్థితి యజమానులు తెచ్చుకోవద్దని హితవు పలికారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబా ఫులే జయంతి వేడుకలు,





ఎమ్మిగనూరు, ఏప్రిల్, 11 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి వేడుకలో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫులే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ. మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపులే అని కొనియాడారు. సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతున్న వర్గాలకు కొత్త దారి చూపి చేయి పట్టి నడిపించిన మహోన్నత వ్యక్తి అని ప్రశంసించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటి చెప్పి, దేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మహానుభావుడు ఫులే అని తెలిపారు. కన్యాశుల్కం, బాల్య వివాహాలు వంటి మూఢాచారాలకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటాలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎం ఎస్ ఎం ఈ ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ పార్కు పనులను సందర్శించిన ఎమ్మెల్యే బివి.,

ఎమ్మిగనూరు, ఏప్రిల్, 11 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామ సమీపంలో నిర్మించనున్న ఎం ఎస్ ఎం ఈ ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ పార్క్ ను ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా పనుల పురోగతిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ రంగ అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలకమవుతుందని తెలిపారు. టెక్స్టైల్స్ పార్కును స్థాపించడం ద్వారా చేనేతలకు మెరుగైన అవకాశాలు, ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్, ఆధునిక డిజైన్లు, నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు.అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా చేనేతలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే బీవీ. జై నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి),రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, పట్టణ మరియు మండల కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు ఫూలే -సమాన హక్కులు

<u>సమగ్ర అభివృద్ధిఫూలే ఆశయాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి</u>




మంత్రాలయం , ఏప్రిల్ 11,(శ్రీచక్ర) : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతిపూలేరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్షతను ఎదుర్కొని, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కార్త పూలె అని కొనియాడారు. సమాన హక్కులు అందరికీ అందాలని జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటిస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. బీసీ వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు 2024?25లో సుమారు రూ. 39,000 కోట్ల నిధులు కేటాయింపు2025?26లో రూ. 47,000 కోట్లకు పైగా బడ్జెట్ పెంపు ,బీసీల కోసం ప్రత్యేకంగా రూ. 51,000 కోట్ల వరకు ఖర్చు లక్ష్యంఈ ఏడాదిలోనే బీసీ సంక్షేమానికి రూ. 15,000 కోట్ల వ్యయం ,స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు అమలు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల కోసం చర్యలు ,బీసీ కుల గణనకు నిర్ణయం ? మరింత న్యాయం కోసం కీలక అడుగు ,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టపరమైన చర్యలుయువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి పథకాలు మత్స్యకారులు,నాయీబ్రాహ్మణులు, సొరగాళ్లు వంటి వృత్తి ఆధారిత వర్గాలకు ఆర్థిక సహాయం పెంపు విద్యార్థులకు హాస్టల్స్, కోచింగ్, ఉచిత విద్యా సదుపాయాలు ఆదరణ 3.0 వంటి పథకాల ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహంఈ పథకాలు ద్వారా కూటమి ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



మార్కాపురం ఏప్రిల్ 11 ( శ్రీ చక్ర)మార్కాపురం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, నందు ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా, ఇటీవల.గ్రూప్-1.అసిస్టెంట్.ఎక్సైజ్. సూపరింటెండెంట్ అధికారిగా ఎంపికైన ఒద్దుల సుజిత్ రెడ్డి మాట్లాడుతూ....మహాత్మా జ్యోతి రావు పూలే గారి జన్మదినాన్ని నిర్వహించడం.చాలా.ఆనందదాయకమని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, విద్యకు, సామాజిక అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అని తెలిపారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్.రెడ్డి.మాట్లాడుతూ .బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ వారికి పాఠశాలలను మరియు శ్రామికుల కోసం రాత్రి బడిని నిర్వహించిన గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలియజేశారుఈ సందర్భంగా పాఠశాలలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా గౌరవ వందనం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# 487 వ నేత్ర దాతగా ఓ. చిట్టిబాబు



సూళ్లూరుపేట, ఏప్రిల్ 11(శ్రీచక్ర): సూళ్ళూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమం లో భాగంగా, నూళ్ళూరుపేట, కోటపో లూరు రోడ్డు,ఫ్లోరా అపార్ట్మెంట్ వాస్తవ్యులు ఓగూరు చిట్టిబాబు (57సం.లు) మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేయడం జరిగింది.చిట్టిబాబు మరణించినా,నేత్రదానం ద్వారా ఇద్దరు శరీరాలలో జీవించే ఉంటారు.ఆచార్య భరద్వాజ సేవా సంస్థ, సూళ్ళూరుపేట వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో వీరు 487వ నేత్రదాతగా నిలిచారని సంస్థ ప్రతినిధులు తెలిపారు

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



సూళ్లూరుపేట,ఏప్రిల్ 11(శ్రీచక్ర):సామాజిక విప్లవ పితామహుడు, మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఈరోజు సూళ్లూరుపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తిరుపతి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపి ఆచారి పిలుపుమేరకు అత్యంత ఘనంగా నిర్వహించినట్టు తిరుపతి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి పిచ్చిక సూరిబాబు(దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధి)అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్య కోసం పూలే గారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. పూలే గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బిజెపి ప్రభుత్వం కూడా ఆయన చూపిన 'అంత్యోదయ' మార్గంలోనే పేదల సంక్షేమం కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్,జిల్లా కార్యదర్శి విజయ, కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు కోటయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శులు శివ,శశి కుమార్, ఉపాధ్యక్షులు సాగర్,రమేష్, శ్రీనివాసులు,మన్నెముద్దు పద్మజా,హైమావతి,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్ ఈ ఓ

కోట : ఏప్రిల్ 11 (శ్రీ చక్ర): కోట మండలంలోని కర్లపూడి,ఇళ్లకూరు పాడు లోని పాఠశాలలను కోట ఎమ్ ఈ ఓ దారా.మస్తానయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కర్లపూడి గ్రామం హరిజనవాడలోని మండల ప్రజా పరిషత్ స్కూల్,అదేవిధంగా ఇళ్లకూరు పాడు లోని పాఠశాలను సందర్శించి సమీపంలోలోని అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు.అంతేకాకుండా పిల్లలు యొక్క విద్యా సామర్థ్యంను క్షుణ్ణంగా పరిశీలించారు.పిల్లలుకు అందించే మిడ్డే మీల్స్ నిర్వహణపై పలు విషయాలును ఆరా తీశారు.



# మాజీ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని





కల్లూరు, ఏప్రిల్ 11 (శ్రీచక్ర): కల్లూరు మరియు ఓర్వకల్లు మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా శనివారం తన నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ,సుపరిపాలన అందించిన కల్లూరు మరియు ఓర్వకల్లు మండలాలకు చెందిన సర్పంచుల సేవలను ప్రశంసించి, సర్పంచులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషిచేసిన ప్రతి సర్పంచ్ అభినందనీయులని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో గ్రామాభివృద్ధి దిశగా జరిగిన మార్పులు సర్పంచుల కృషి వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపినందుకు సర్పంచులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి బలంగా నిలిచి ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మరియు ఓర్వకల్లు మండల నాయకులు జడ్పీటీసీ,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్లు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, ఏప్రిల్ 11 (శ్రీచక్ర)ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 48 అర్జీలు అందాయి. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ఎటువంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేస్తూ, పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్య మవుతుందని సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని ఆయన ఓఅన్నారు.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు,కూటమి పార్టీ నాయకులు సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ శ్రేణులు అర్జీదారులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం:మంత్రి సుభాష్





రామచంద్రపురం, ఏప్రిల్ 11 (శ్రీచక్ర)సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి, మహిళ విద్య కోసం విశేష కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమహ నీయునికి జోహార్లు అర్పించారు.అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్టీసీ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం, పులిహోర పంపిణీ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన సూచించారు.మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్పతనాన్ని, ఆయన సమాజానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.విద్యతోనే సమస్తం సాధ్యం అన్న పూలే ఆలోచనలను గుర్తుచేస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలను వివరించారు. ముఖ్యంగా మహిళల విద్యకు ప్రోత్సాహం, సమానత్వం, వితంతువుల పునర్వివాహం, వారి గౌరవప్రద జీవనం కోసం కృషి చేశారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి సాధించేందుకు అందరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు నలుగురు గొల్లపాలెం హై స్కూల్ విద్యార్థులు

కాజులూరు, ఏప్రిల్ 11 (శ్రీచక్ర)గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురువిద్యార్థులు జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈమేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలా మణి తెలిపారు. నవంబర్ 22 నుండి 24 వరకు పులివెందుల లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలలో జె జయకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీ లో ఈ నెల 16 నుండి 22 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఎంపిక అయ్యారని, నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన అండర్ 14 బేస్ బాల్ స్టేట్ మీట్ లో కె.లోకేశ్వరి దీపిక, డి. సంగీత, డి.ఆదర్శ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీ ఈ నెల 16 నుండి 22 వరకు జరితే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని అని కోచ్ పాఠశాల పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు.ఎంపిక అయిన క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు చందాల ఆదినారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ చందాల ఆదినారాయణ, రిటైర్డ్ బి సి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సనపల ధనరాజు అందజేసారు.జాతీయ స్థాయి లో కూడా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలి అని గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివో శ్రీ జె.రాంబాబు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్,గ్రామ టీడీపీ అధ్యక్షులు నక్క శ్రీను, అంగర శ్రీను, చందాల మల్లిబాబు పాఠశాల ఉపాధ్యాయులు పీడీ ఇమ్మనెల్ రాజ్, ప్రసాద్, గంగరాజు, దుర్గా రత్నం పాల్గొన్నారు.




# గొల్లపాలెంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.





కాజులూరు, ఏప్రిల్ 11( శ్రీచక్ర) కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో శివాలయం వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మేడిశెట్టి శ్రీరాములు మాస్టారు ఆధ్వర్యంలో 198వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పూలే చరిత్రను కార్యక్రమానికి హాజరైన వక్తలు వివరించారు .ఈ కార్యక్రమానికి దేవు సదానందం మాస్టారు ,బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు బిజెపి మండల పుణ్యమంతుల శివాజీ , కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, పలువురు పెద్దలు సరస్వతి,కోకా హరి, అబ్బులు ,అబ్బులు వెలగా శివ ,మేడిశెట్టి రాంబాబు పలువురు బిజెపి శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు .తొలుత శ్రీరాముని మాస్టారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందన సమర్పణతో డాక్టర్ వీరభద్ర రావు ముగింపు ఉపన్యాసంతో కార్యక్రమం ముగిసింది.

# వైసీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించిన వైసీపీ నేతలు



రామచంద్రపురం, ఏప్రిల్ 11 (శ్రీచక్ర)మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని,రామచంద్రపురం వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం కోసం, విద్యా విస్తరణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు ఆయన చేసిన సేవలు అమూల్యం అన్నారు.సమాజంలో సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈసందర్భంగా కొనియాడారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పూలే సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# సోషల్ మీడియా అస్త్రసన్యాసం

విజయవాడ ఏప్రిల్ 11,జనసేన సోషల్ మీడియా బలహీనమైంది. ఒకరకంగా జనసైనికులు అస్త్ర సన్యాసం చేసినట్లు కనిపిస్తున్నారు. 2014 నుంచి 2024 తర్వాత కూడా ఎంతో యాక్టివ్ గా ఉండే జనసైనికులు సోషల్ మీడియాలో ఇప్పుడు యాక్టివ్ గా కనిపించడం లేదు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై చేసే విమర్శలకు కూడా వారి నుంచి స్పందన లేదు. ఇది ప్రమాదకరమని జనసేన పార్టీ నాయకత్వం గుర్తించాలి. ఈ ఏడాదిన్నర కాలంలో తమను విస్మరించారన్న కారణంతోనే వారు సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేకపోవడానికి ప్రధాన కారణమని పార్టీ నేతలే స్వయంగా అంగీకరిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం ఎక్కువ మంది జనసైనికుల్లో ఉంది. తాము అనవసరంగా పవన్ కల్యాణ్ కు సపోర్టుగా పోస్టులు పెట్టి ప్రత్యర్థులు కావడం ఎందుకన్న ఆలోచనలో ఉన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదు. పవన్ కల్యాణ్ పైన కానీ, ఆయన కుటుంబ సభ్యులపై ఎవరు విమర్శలు చేసినా వదలకుండా వెంటపడే వారు. పవన్ కల్యాణ్ ఒక పిలుపునిస్తే వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు చేసేవారు. రోడ్లమీద గుంతల విషయంలోనూ గత ప్రభుత్వంలో జనసైనికులు సోషల్ మీడియాను షేక్ చేయగలిగారు.కానీ ఇప్పుడు పవన్ పైనా, ఆయన కుటుంబ సభ్యులపైన వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నా పట్టీపట్టనట్లు ఊరుకుంటున్నారు. వైసీపీ నాయకురాలు రోజా అసలు రాజకీయాలకు సంబంధం లేని అన్నా లెజినోవా ని టార్గెట్ చేస్తూ మాట్లాడుతుంటే వారికి కౌంటర్ ఇవ్వడానికి జనసేన నుంచి గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ లతో పాటు చివరకు జనసైనికులు కూడా స్పందించకపోవడం ఆ పార్టీ బలహీనత ఏంటో చెప్పకనే చెబుతుంది. జనసైనికులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారని గత కొంత కాలం నుంచి నాయకత్వం గ్రహించినా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదన్నది పార్టీ నుంచి వినిపిస్తున్న మాట

# పిడుగురాళ్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

పిడుగురాళ్ల, పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద పూలే 199వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళికి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటినీచారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వర్ల అగస్టీన్, దేగల అబ్రహం లు మాట్లాడుతూ, పూలే భారత దేశంలోని పోరాటాలకు పునాది వేశారని, ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి బహుజనులకు ఎన్నో స్కూల్స్ కట్టించి విద్యా వ్యాప్తి చేశారని, పురోహితుడు లేని వివాహాలు జరిపించారననీ, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన్న పోరాట యోధుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు మనీదా మోహన్, రామా ఇశ్రాయేలు, సంద్రపాటి నాగేశ్వరరావు, కొమ్ము మరియదాసు, దేగల యోహాన్, ఎస్.కె నాగుల్ మీరా, మందా ఏసోబు, మురికిపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ రేసు

## భారీగా పెరుగుతున్న ఆశావహులు

విజయవాడ, ఏప్రిల్ 11,తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

# కేబినెట్ లో లీక్ వీరులు...

కాకినాడ, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. అదే 'కేబినెట్ అజెండా లీక్'. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడక ముందే బయటకు పొక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ అంశంపై మంత్రులకు ఆయన క్లాస్ పీకడమే కాకుండా, సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సాధారణంగా కేబినెట్ సమావేశం అంటే అత్యంత గోప్యంగా జరిగే ప్రక్రియ. అందులో చర్చించే అంశాలు, తీసుకోబోయే నిర్ణయాలు సమావేశం ముగిసిన తర్వాత మీడియాకు వెల్లడిస్తారు. కానీ, గత కొంతకాలంగా ఏపీలో కేబినెట్ భేటీ కంటే ముందే అజెండాలోని అంశాలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నారు.ప్రభుత్వంలోని అత్యున్నత నిర్ణాయక మండలి నిర్ణయాలు ఇలా వీధికెక్కడం ఏంటని సీఎం మంత్రులను సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్ని నిర్ణయాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గత చరిత్రను గుర్తు చేస్తూ మంత్రులను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ తీసుకున్న సంచలన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో కేబినెట్ అజెండా లీక్ అయినప్పుడు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడని ఎన్టీఆర్ ఏకంగా తన పూర్తి మంత్రిమండలిని రద్దు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఇకపై అజెండా లీక్ అయితే దానికి సంబంధిత శాఖా మంత్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.ప్రభుత్వ సమాచారం లీక్ అవ్వడం వెనుక రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి. తాము చేస్తున్న పనులు లేదా తీసుకోబోయే నిర్ణయాలను ముందే లీక్ చేయడం ద్వారా క్రెడిట్ కొట్టేయాలని కొందరు మంత్రులు లేదా వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం ఉంది. మంత్రుల కార్యాలయాల్లోని పీఎస్ లు లేదా ఇతర సిబ్బంది ద్వారా మీడియాకు సమాచారం చేరుతోందా? అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. భూముల కేటాయింపు లేదా కొత్త పథకాలకు సంబంధించిన నిర్ణయాలు ముందే లీక్ అయితే మార్కెట్ శక్తులు వాటిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కేబినెట్ గోప్యతను కాపాడలేకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న పట్టు సడలుతుందనే భావన ఏర్పడుతుంది.చంద్రబాబు కేవలం హెచ్చరికతోనే ఆగిపోకుండా, నిఘా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. "గతంలో లీకులు జరిగాయి.. ఇకపై అవి పునరావృతం కాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఉదంతాన్ని గుర్తు చేయడం ద్వారా, తాను కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోననే సంకేతాన్ని తన కేబినెట్ సహచరులకు పంపారు.

# జనారణ్యంలోకి జంతువులు

కర్నూలు, ఏప్రిల్ 11, (రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణవే నరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నారు.

# ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

నెల్లూరు, ఏప్రిల్ 11, ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత? గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.

# 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు


తిరుపతి, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది.పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0

విజయవాడ, ఏప్రిల్ 11, తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ుఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ుఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ుఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

విజయవాడ, ఏప్రిల్ 11,వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా



వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే? వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

# వైసీపీతో బీసీవై కలిసి పోటీ...

విజయవాడ, ఏప్రిల్ 11, రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఏ స్థితిలో ఉంటారో చెప్పలేము. ఎందుకంటే ఒకసారి ఓటమి ఎదురవుతుంది. మరోసారి గెలుపు తలుపు తడుతుంది. అయితే రాజకీయ అవసరాలు కూడా అంతే. ఎవరితో ఏ అవసరం వస్తుందో చెప్పలేం కూడా. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అదే పరిస్థితి. ప్రత్యర్థి పార్టీలను ఓ రేంజ్ లో వేసుకోవడం వైసీపీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు. అయితే ఈ విషయంలో జనసేన కూడా బాధితురాలు. ఎందుకంటే జనసేన ను టార్గెట్ చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రచారం అంటూ లేదు. మొన్న జనసేన సంపూర్ణ విజయం, వైయస్సార్ కాంగ్రెస్ దారుణ ఓటమితో ఈ ప్రచారం కొట్టుకెళ్లిపోయింది. కానీ ఇప్పుడు అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారత చైతన్య యువజన పార్టీ.. అలియాస్ బిసివై పార్టీపై ఆధారపడుతోందన్న టాక్ ప్రారంభం అయింది. ఆ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడుతుండడం కొత్త రాజకీయ పరిణామం.చిత్తూరు జిల్లాకు చెందిన బోడె రామచంద్ర యాదవ్ భారత యువజన చైతన్య పార్టీని ఏర్పాటు చేశారు. బడుగులకు రాజ్యాధికారం అన్న నినాదంతో ఈ పార్టీని స్థాపించారు. పారిశ్రామికవేత్త అయిన బోడే రామచంద్ర యాదవ్ కు కేంద్రంలో మంచి పట్టు ఉంది. 2019 ఎన్నికల కు ముందు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి జనసేన తరఫున పుంగనూరు నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. కనీసం డిపాజిట్లు రాలేదు. అయితే తరువాత భారత చైతన్య యువజన పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బీసీవై పార్టీని టార్గెట్ చేశారు. పలుమార్లు బోడే రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి కూడా జరిగింది. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ చంద్రబాబు బీసీవై పార్టీ వెనుక ఉన్నారనేది అప్పట్లో ఒక విమర్శ. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే బోడె రామచంద్ర యాదవ్ పై ఓ రేంజ్ లో విరుచుకు పడేవారు. ఆయన పేరును ప్రస్తావించేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. పూజకు పనికిరాని పువ్వు అని సంబోధించేవారు. గతంలో బోడె రామచంద్ర యాదవ్ పై దాడి జరిగినప్పుడు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఖండించారు. ఒక సాధారణ నేతగా ఉన్న బోడె రామచంద్ర యాదవ్ విషయంలో ప్రతిపక్ష నేత స్పందించడం అప్పట్లో ఒక సంచలనమే. కనీసం బీసీవై పార్టీ ఒక పార్టీయేనా అని వ్యాఖ్యానించేవారు వైసీపీ సామాన్య కార్యకర్తలు.. కానీ ఇటీవల ఎందుకో బోడె రామచంద్ర యాదవ్ రూట్ మారింది. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని విపరీతంగా వ్యతిరేకిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి విషయంలో సానుకూలంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కట్టాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే బీసీవై పార్టీని కూటమి ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నారన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# వీటి సూప్.. సూపర్: అలోవిరాను మించిన ప్రయోజనాలు



వేడివేడి సూప్ మంచి రుచిని అందించడమే కాకుండా, శరీరానికి వెచ్చదనాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. ఇంటి వద్దే సూప్ తయారుచేసుకున్నప్పుడు, అందులో వాడే కూరగాయలు, మాంసం వంటి వాటి పోషక విలువలు పూర్తిగా ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిలో మునక్కాయ ఓ భాగం. వీటిని కూర, సాంబార్ లల్లో వేసుకోవడంతో పాటు సూప్ గా కూడా తీసుకోవచ్చు. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంత మేలు కలగిస్తుందీ సూప్.మునగకాయ సూప్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సీ, విటమిన్ ఏ రోగనిరోధక కణాలను క్రియాశీలం చేసి, శరీరం సహజ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో వ్యాధుల బారి నుండి రక్షణ లభిస్తుంది. మునగకాయలోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అలాగే ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అదేవిధంగా మునగాకుల్లోని ఐరన్, మెగ్నీషియం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉంచే శక్తిని అందిస్తాయి.ఇవి కాకుండా, మునగలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఒత్తిడి, వృద్ధాప్య ఛాయల నుండి రక్షిస్తూ, స్పష్టమైన, కాంతివంతమైన చర్మాన్ని అందిస్తాయి. మునగలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే సమ్మేళనాలు ఉండటం ద్వారా శరీర శక్తికి, మంచి మానసిక స్థితికి దోహదపడుతుంది. కాల్షియం, ఫాస్పరస్‌లు అధికంగా ఉండటం వల్ల మునగ ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వాటి దృఢత్వానికి మద్దతునిస్తుంది.మునక్కాయ సూప్ తయారీకి కావాల్సిన పదార్థాలు:2 మునగకాయలు, 1 గుప్పెడు మునగ పూలు, 1 గుప్పెడు మునగాకులు, 1 చిన్న టమాటో, 1 టీస్పూన్ వెన్న, అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ పసుపు, 1 కప్పు ఉడికించిన పెసరపప్పు, రుచికి సరిపడా ఉప్పు, రుచికి సరిపడా మిరియాల పొడి.:తయారీ విధానం:ముందుగా, పెసరపప్పును శుభ్రంగా కడిగి, తగినంత ఉప్పు, మిరియాల పొడి, పసుపు కలిపి ప్రెషర్ కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి.తరువాత, మునగకాయలను శుభ్రం చేసి, వేలి పొడవు ముక్కలుగా తరగాలి. వీటిని రెండు కప్పుల నీటితో ఒక పాన్‌లో వేసి మెత్తగా ఉడికించాలి. ఉడికిన మునగకాయ గుజ్జును స్పూన్‌తో తీసి పక్కన పెట్టుకోవాలి. ఈ గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.చివరగా, ఒక పాన్‌లో వెన్న వేసి వేడి అయ్యాక జీలకర్ర వేసి చిటపటలాడనివ్వాలి. ఆపై మునగ పూలు, మునగాకులు, తరిగిన టమాటో ముక్కలను వేసి మెత్తబడే వరకు వేయించాలి. ఇప్పుడు ఉడికించిన పప్పు నీటిని కలిపి మరిగించాలి.ఈ మిశ్రమం ఒకే రకంగా అయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. ఇప్పుడు మునగకాయ గుజ్జును కలిపి బాగా మిక్స్ చేయాలి. రుచికి తగ్గట్టుగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా మరిగించిన తర్వాత వేడివేడిగా సర్వ్ చేయాలి.

## రోజూ రాత్రిళ్లు చపాతి తింటున్నారా – అయితే, ఇది తెలుసుకోవాల్సిందే...!!

ఈ మధ్య కాలంలో మారుతున్న జీవన శైలి అనారోగ్యానికి కారణం అవుతోంది. ఆహారపు అలవాట్లు కొత్త సమస్యలు తెస్తున్నాయి. ఇదే సమయంలో కొంత మంది వేగంగా తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుంటున్నారు. తమ డైట్ నుంచి రైస్‌ను తీసేసి చపాతీ తింటూ ఉంటారు. కొంతమంది ప్రతీ రోజూ రాత్రి చపాతీ తింటూ ఉంటారు. రెండు లేదా మూడు చపాతీలు తిని భోజనాన్ని ముగిస్తుంటారు. ఇలా ప్రతీ రోజూ రాత్రి చపాతీ తినటం ఎంత వరకు మేలు?.. రాత్రి పూట చపాతీ తినటం లాభమా.. నష్టమా అనే సందేహాలు ఉన్నాయి. చపాతీలు తీసుకోవటం వలన ఏం జరుగుతుందనేది నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫేస్ చేసే ప్రధాన సమస్య డయాబెటీస్. దీన్ని నియంత్రణలో ఉంచుకోవాలంటై సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే డయాబెటీస్ ఉన్నవారు నైట్ డిన్నర్‌లోకి చపాతీ, రైస్ తినే విషయంలో చాలా గందరగోళానికి గురవుతారు. చపాతీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పరిశోధనల ప్రకారం చపాతీలు గుండె ఆరోగ్యానికి ప్రయోజన కరంగా గుర్తించారు. బరువు తగ్గడానికీ చపాతీలు మంచి ఆహారం అని నిపుణులు అంటున్నారు. రోజూ రెండు సాధారణ సైజు చపాతీలను తినడం వల్ల ఇందులో ఉండే అధిక పీచు ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండేలా చేస్తుందని వివరించారు. ఇందులోని పీచు జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కృషి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం, అజీర్తి, గ్యాస్.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలున్న వారు నిపుణుల సలహా మేరకు రోజూ చపాతీని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. మరిన్ని కనుగొనండి ఆటోమొబైల్స్ రివ్యూస్ సినిమా వార్తలు రాష్ట్ర వార్తలు సేవ రాజకీయ విశ్లేషణ వీడియో వార్తలు అదే విధంగా చపాతీని పోషకాల సమ్మేళనంగా చెబుతారు.ఇందులో బి, ఇ విటమిన్లతో పాటు క్యాల్షియం, జింక్, కాపర్, అయొడిన్, మాంగనీస్, సిలికాన్, పొటాషియం.. వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. చపాతీల్లో ఉండే అధిక ఐరన్ స్థాయులు శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయిని క్రమబద్ధీకరిస్తాయని నిపుణులు వెల్లడించారు. ఫలితంగా రక్తహీనత తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని సూచిస్తున్నారు. చపాతీలో ఉండే సెలీనియం క్యాన్సర్ కారకాలు శరీరంపై దాడి చేయకుండా కాపాడుతాయని వివరించారు. కాగా, చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల శరీరంలో అనవసర కొవ్వులు చేరతాయని నిపుణులు హెచ్చరిక చేస్తున్నారు. ముడిగోధుమలు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. గోధుమపిండికి రాగి, సోయాబీన్, చిరుధాన్యాలతో చేసిన పిండిని కూడా కలుపుకొని చపాతీ తయారుచేసుకోవచ్చని చెబుతున్నారు. లేదంటే బయట దొరికే మల్టీగ్రెయిన్ పిండిని వాడుకోవాలని సూచిస్తున్నారు. కాగా, చపాతీలను పరిమితంగా తీసుకున్న వరకు సమస్య ఉండదని.. దాటితే మాత్రం సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.




# షుగర్ కంట్రోల్ లో లేకుంటే చర్మంపై ఈ సంకేతాలు.. జాగ్రత్త



డయాబెటిస్ మన జీవితాన్ని డేంజర్ జోన్ లోకి నెడుతుంది. ఇప్పుడు సమాజంలో జీవన విధానం కారణంగా చాలామంది షుగర్ బాధితులుగా మారుతున్నారు. రక్తంలో అధిక చక్కెర (హై బ్లడ్ షుగర్) సమస్య శరీరంలో ముందుగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇస్తుంది. నియంత్రణలేని మధుమేహం మెడ, ముఖం, పాదాలు వంటి భాగాలపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతుంది. డయాబెటిన్ కంట్రోల్ లో లేకుంటే చర్మ ఆరోగ్య భంగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు మనకు తెలీకుండానే చిన్న రక్తనాళాలు, నరాలకు నష్టం జరుగుతుంది. ఈ నష్టం మొదటగా చర్మం పై పొరలపై కనిపిస్తుంది. చర్మ సమస్యలు డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే వచ్చే అవకాశం ఉంది. భారతదేశంలో వేడి, తేమ కారణంగా ఈ సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది. కుటుంబ చరిత్ర ఉన్నవారు లేదా స్థూలకాయం ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరిన్ని కనుగొనండి చక్కెర పగిలిపోయిన చర్మం.. కంట్రోల్ లో లేని డయాబెటిస్ సంకేతం డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే పొడిబారిన చర్మం ఒక సమస్యగా మారుతుంది. ముఖ్యంగా కాళ్లు, చేతులు, మోచేతులు గరుకుగా మారి దురద పెరుగుతుంది. చర్మం పగుళ్లు రావడం కూడా సాధారణంగా జరుగుతుంది. అధిక చక్కెర శరీర కణజాలాల నుంచి ద్రవాన్ని లాగడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. మాయిశ్చరైజర్ వాడినా ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే అవుతుంది. మెడతో పాటు ఆ భాగాలలో నల్లని మచ్చలు మెడ, చంకలు, గజ్జల వద్ద నలుపు రంగు, నల్లని మచ్చలు కనిపిస్తే అది 'అకాంథోసిస్ నైగ్రికన్స్' కావచ్చు. ఇది ఇన్సులిన్ నిరోధకతకు ప్రధాన సూచన. చాలామంది మొదట మెడ మడతల వద్ద ఈ మార్పును గమనిస్తారు. నెమ్మదిగా మానని గాయాలు మరో ప్రమాదకర సంకేతం. పాదాలపై చిన్న గాయాలు, కోతలు వారాల తరబడి మానకపోతే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. అలాగే తరచూ స్కిన్, ఫంగల్ లేదా బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు రావడం కూడా అధిక చక్కెర స్థాయిలను సూచిస్తుంది. ! చిన్న చర్మ మార్పులు కనిపించినా నిర్లక్ష్యం చెయ్యొద్దు కొంతమందికి కాళ్ల దిగువ భాగంలో లేత గోధుమ రంగు గుండ్రని మచ్చలు) కనిపిస్తాయి. ఇవి నొప్పి లేకపోయినా రక్తనాళాల నష్టానికి సూచికలు.వైద్యులు ఇంట్లోనే పాదాలు, మెడ రంగు, కొత్త దద్దుర్లను, మచ్చలను తరచూ గమనించాలని సూచిస్తున్నారు. రెండు వారాలకు మించి మార్పులు కొనసాగితే నిర్లక్ష్యం చెయ్యకుండా వైద్యులను సంప్రదించాలి.

# మద్యం రెగ్యులర్ గా తీసుకుంటే పిల్లలు పుట్టటం కష్టమేనా, నిజమెంత..!?




మద్యపానం ఆరోగ్యానికి హానికరం. అయినా, మద్యం అమ్మకాలు మాత్రం ఎక్కడా తగ్గటం లేదు. పండుగలు.. ప్రత్యేక సందర్భాల్లో మద్యం వినియోగం మరింతగా పెరుగుతోంది. పెరుగుతున్న మద్యం వినియోగం తో అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒత్తిడి వచ్చినా.. పార్టీలు చేసుకోవాలన్నా మద్యం మార్గంగా మారింది. మద్యం తీసుకోవటం ద్వారా వచ్చే అనారోగ్య సమస్యల్లో ఇప్పుడు సంతానోత్పత్తి పైన ప్రభావం ఈ మధ్య కాలంలో పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ఇందు కోసం చికిత్స తీసుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మద్యపానం రెగ్యులర్ గా తీసుకునే వారిలో వస్తున్న ఆరోగ్య సమస్యల పైన తాజాగా పలు రిపోర్ట్స్ కీలక అంశాలను వెల్లడించాయి. మద్యపానంతో పాటుగా మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు ఆరోగ్య పరంగా సమస్యలకు కారణం అవుతున్నాయి. ఇటీవల యువత లేట్ నైట్ పార్టీలకు బాగా అలవాటుపడింది. పార్టీలు అర్ధరాత్రి ప్రారంభమై, తెల్లవారుజామున 2-3 గంటల వరకు కొనసాగుతున్నాయి. ఇది మెదడులో ఒత్తిడిని గణనీయంగా పెంచుతుంది. చాలామంది వీటిని రిలాక్సేషన్ అని భావించినప్పటికీ.. ఒక హానికరం అలవాటుగా మారి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇదే సమయంలో తాజాగా అమెరికాకు చెందిన పరిశోధకులు చేసిన అధ్యయనం లో రెగ్యులర్ గా మద్యం తీసుకున్న వారిలో సంతాన సమస్య గుర్తించినట్లు నివేదికలో వెల్లడించారు. పరిమితి మంచి మద్యపానం ద్వారా సమస్య ఏర్పడినట్లుగా గుర్తించారు. అమెరికాకు చెందిన పరిశోధకులు 400 మందికి పైగా అభ్యర్థులను ఎంచుకున్నారు. దాదాపు 18 నెలలపాటు వీరిని తమ దినచర్య నమోదు చేయమని సూచించారు. కొద్దిపాటి మద్యం కూడా వీరి సంతాన సాఫల్యం మీద ప్రభావం చూపినట్లు తేల్చారు. తానోత్పత్తి సమస్యలు కేవలం మద్ పానంపై మాత్రమే ఆధారపడి ఉండవని.. వ్యక్తుల సాధారణ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, శరీరంలో పోషకాహార విలువలు, విటమిన్ లోపాలు లాంటి అనేక అంశాలు సంతాన రేటును ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు కూడా సంతాన ఉత్పత్తిని దెబ్బ తీసే అవకాశం ఉందని విశ్లేషించారు.

# ముల్లంగి.. మీ ఆరోగ్యానికి దిక్సూచి

ఆధునిక జీవనశైలి, బిజీ దినచర్యలు, ప్రాసెస్ చేసిన ఆహారం, ఒత్తిడి వంటివాటితో ఫ్యాటీ లివర్ సమస్య విస్తృతమవుతోంది. చాలా మందికి సాధారణ పరీక్షల వరకు కాలేయ సమస్య తెలియడం లేదు. వైద్య సహాయంతో పాటు, రోజువారీ ఆహారంలో చేసే తేలికపాటి మార్పులు కాలేయ ఆరోగ్యం మెరుగుపడటానికి సహాయపడతాయి. అటువంటి ఆహారాలలో ముల్లంగి ఒకటి. దీన్ని కాలేయానికి సూపర్ హీరోగా అభివర్ణిస్తుంటారు నిపుణులు. కాలేయం నుండి విష పదార్థాలను బయటకు పంపడానికి, ఆరోగ్యంగా ఉంచడానికీ ముల్లంగి తోడ్పడుతుంది. డిటాక్స్‌పై చేయగలుగుతుంది. ఇందులో ఉండే గ్లూకోసినోలేట్, ఐసోథియోసైనేట్ వంటి సమ్మేళనాలు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి కాలేయ పనితీరు మెరుగుపర్చుతాయి. రోజువారీ ఒత్తిడిని ఎదుర్కొంటోన్న వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కలిగే నష్టాన్ని ఎదుర్కొని, కాలేయ వాపును నిరోధిస్తాయి. మరిన్ని కనుగొనండి ముల్లంగిని ముల్లంగి ఆరోగ్యంగా ఆరోగ్య ఆరోగ్యానికి జీవనశైలి విటమిన్లు ఆరోగ్యం ముల్లంగి పైత్యాన్ని తగ్గించగలదు. అలాగే కొవ్వును సమర్థవంతంగా జీర్ణం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే గ్లూకోసినోలేట్లు శరీర వాపును తగ్గించడంలో సహాయపడతాయి, ఫ్యాటీ లివర్ సమస్యలను తీవ్రతరం చేసే కారకాలతో



పోరాడతాయి. దీన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అధిక బరువును సైతం నివారించుకోవచ్చు. ఉదయం ముల్లంగి నీరు లేదా ఖాళీ కడుపుతో రసం తీసుకోవడం, సలాడ్‌లలో పచ్చి ముల్లంగిని మిక్స్ చేయడం, భోజనంలో ఓ భాగంగా తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలను నిర్మూలించినట్టవుతుంది. ముల్లంగిలో అధిక పోషకాలు ఉండటం వల్ల దీనికి యాంటీడయాబెటిక్, యాంటీక్యాన్సర్ వంటి నిర్దుష్ట ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎక్కువగా ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల లభ్యతకు ఇది ప్రధాన వనరు. దీనిని మితంగా తీసుకోవడం ముఖ్యం. అధిక వినియోగం కొన్ని దుష్ప్రభావాలకు దారితీయవచ్చు. గర్భిణులు పచ్చి ముల్లంగిని తీసుకోకుండా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## పిల్లోడు కాదు పిడుగు.. కేక పుట్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ




గౌహతి: ఇదేమీ చిన్నపిల్లల ఆటకాదు. 15 ఏళ్లే కదా అనుకుంటే పొరపాటే. ఐపీఎల్‌లో యువ సెన్సేషన్ .. వైభవ్ సూర్యవంశీ( ఇరగదీస్తున్నాడు. భారీ షాట్లతో అలవోకగా మేటి బౌలర్లను ఆడేస్తున్నాడు. పిల్లవాడిని కాదు.. పిడుగునే అన్నట్లు విరుచుకుపడుతున్నాడు. టీ20 క్రికెట్ లీగ్‌లో ఓ కొత్త తరహా ఆటశైలికి తెరలేపుతున్నాడు. ఐపీఎల్‌లో భాగంగా బెంగుళూరుతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో దుమ్మురేపాడు. బంతి ఎటు వేసినా.. దాన్ని బౌండరీ దాటించేశాడు. మేటి బౌలర్లను కూడా ఈజీగా ఆడేశాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ కొట్టాడు వైభవ్. ఇక ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లోనూ భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌ను చాలా టెక్నిక్‌తో ఎదుర్కొన్నాడు. ఆరంభంలోనే భువనేశ్వర్ వేసిన యార్కర్‌ను చాలా సమయోచితంగా ఎదుర్కొన్నాడు. కేవలం హిట్టింగ్ మాత్రమే కాదు.. టెక్నికల్ గేమ్ కూడా తన వద్ద ఉందన్న రీతిలో బ్యాటింగ్ ప్రజెంట్ చేశాడు. ఇక ఆస్ట్రేలియా మేటి బౌలర్ హేజిల్‌వుడ్‌ను కూడా ఎదుర్కొన్న తీరు హర్షణీయమే. వాస్తవానికి గాయంతో గ్యాప్ తీసుకున్న హేజిల్‌వుడ్.. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడాడు. జైస్వాల్‌ను అతను చాలా తెలివిగా ఔట్ చేశాడు. ఇక అదే తరహా బంతిని వైభవ్‌కు వేశాడు. కానీ సూర్యవంశీ మాత్రం తన ట్యాలెంట్ ఏంటో చూపించాడు.వైభవ్ బ్యాక్‌లిఫ్ట్ హిట్టింగ్ ఓ ప్రత్యేక ఆర్ట్‌లా ఉంది. బ్యాట్‌ను లిఫ్ట్ చేయడమే కాదు.. రిస్ట్ కూడా అతను ఈజీగా తిప్పేస్తున్నాడు. ఇక బ్యాట్ ఫ్రీ ఫ్లోలా ముందుకెళ్తోంది. వాస్తవానికి ఈ టెక్నిక్‌తో సిక్సర్లు కొడుతుంటారు. కానీ వైభవ్ ఆ టెక్నిక్‌ని ఈజీగా వాడేస్తున్నాడు. వయసులో చిన్నవాడే అయినా.. అతను షాట్ కొడుతున్న తీరు టీమ్‌మేట్స్‌ను ఆశ్చర్యంలోకి నెట్టేస్తోంది. ఆర్సబీతో మ్యాచ్‌లో సూర్యవంశీకి తోడుగా ధ్రువ్ జురెల్ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సూర్యవంశీ షాట్ కొడుతున్నట్లు తీరు తనను ఆకట్టుకుంటోందని మ్యాచ్ తర్వాత ధ్రువ్ తెలిపాడు. అతన్ని చూస్తుంటే మనకేమీ అర్థం కాదు అని జురెల్ తెలిపాడు. మీ కండ్లను మీరే నమ్మలేరు, ఇది నిజం, ఎందుకంటే అసలు ఎలా ఆ బంతిని కొట్టాడో అర్థం కాదు, అదే వికెట్‌పై తాను ఆడుతున్నా, అలాంటి షాట్ మనం ఆడలేమని, వైభవ్ ట్యాలెంట్ మరో లెవల్‌లో ఉందని ధ్రువ్ తెలిపాడు.ప్రతి ప్లేయర్ సూర్యవంశీని ఇష్టపడుతారని, అతని చుట్టే తిరుగుతంటారని కెప్టెన్ రియాన్ పరాగ్ తెలిపాడు. నెట్స్‌లో అతను బ్యాటింగ్ చేయడానికి ఇష్టపడుతాడని, అతనికి నచ్చింది ఇచ్చేందకు ప్రయత్నిస్తుంటామన్నాడు. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో సూర్యవంశీ కేవలం 11 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ అతని బ్యాటింగ్ ఎనర్జీ అంతు చిక్కని మిస్టరీలా ఉంది. శుక్రవారం ఆర్సీబీ విసిరిన 202 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు రాజస్థాన్ జట్టు ఏమాత్రం ఇబ్బందిపడలేదు. ఓపెనర్ సూర్యవంశీ 26 బంతుల్లో 78 రన్స్ చేసి విజయాన్ని సుస్థిరం చేశాడు. 300 స్ట్రయిక్‌రేట్‌తో అతను వీరబాదుడు బాదాడు. అతన్ని ఇన్నింగ్స్‌లో 7 సిక్సర్లు, 8 బౌండరీలు ఉన్నాయి.పవర్‌ప్లే కండీషన్స్‌ను వైభవ్ వాడుకుంటున్న తీరు ప్రత్యర్థులను కన్ఫ్యూజన్‌లోకి నెట్టేస్తోంది. మొదటి ఆరు ఓవర్లకు వర్తించే పవర్‌ప్లే ఆప్షన్‌ను.. సూర్యవంశీ తన స్ట్రోక్ ప్లే కోసం అద్భుతంగా వినియోగిస్తున్నాడు. సిక్సర్లతో విరుచుకుపడుతున్న అతనికి పవర్‌ప్లే కండీషన్స్ చాలా సూటబుల్‌గా మారాయి. 30 యార్డ్స్ సర్కిల్ మాత్రమే కాదు.. వైభవ్ బంతిని ఈజీగా బౌండరీ లైన్ దాటించేస్తున్నాడు. బంతి బ్యాట్‌కు తగిలితే అది సిక్సరే అన్న రీతిలో సూర్యవంశీ కొడుతున్న తీరు బౌలర్లను తికమకపెడుతోంది. బౌలర్ ఎవరన్నది చూడను, కేవలం బంతినే చూస్తాను అని చెబుతున్న వైభవ్ ఆ జోరులోనే హిట్టింగ్ చేస్తూ కేక పుట్టిస్తున్నాడు.ఇక ఆర్సీబీతో ఆడిన వైభవ్ ఇన్నింగ్స్‌పై అనేక మంది ప్రశంసలు కురిపించారు. అతని ఆటతీరుపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కామెంట్ చేశారు. వైభవ్ ఓ అరుదైన, అద్భుతమైన ట్యాలెంట్ బ్యాటర్ అని కితాబు ఇచ్చారు. కళ్లు చెదిరే రీతిలో సూర్యవంశీ బ్యాటింగ్ చేస్తున్నారన్నారు. వైభవ్ ఈ సీజన్‌లో ఇప్పటికే సీఎస్కేతో 52, జీటీతో 31, ముంబైతో 39 రన్స్ స్కోర్ చేశాడు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్.. ఫైనల్‌కు దూసుకెళ్లిన ఆయుష్ శెట్టి




భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రాత్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టించాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)ను ఓడించి ఆయుశ్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10-21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరులో 10-21, 21-19, 21-17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు.కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరఫున ఫైనల్‌కు చేరారు. ఒకవేళ ఫైనల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

## మిస్టరీ స్పిన్నర్ తారిక్ బౌలింగ్‌లో ఆడటానికి ఇష్టపడని డారిల్ మిచెల్..

ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026లో వింత ఘటన చోటు చేసుకుంది. క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ ప్రవర్తన తీవ్ర చర్చనీయాంశమైంది. పాకిస్థాన్ స్టార్ బౌలర్, క్వెట్టాకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌పై చాలాకాలంగా వివాదం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో కూడా అదే అంశం తిరిగి తెర మీదకు వచ్చింది. తారిక్ బౌలింగ్‌లో డారిల్ మిచెల్ ఆడటానికి ఇష్టపడలేదు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలు ఇంతకీ అక్కడ ఏమైందంటే..క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి మధ్య మ్యాచ్ జరుగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో తారిక్ బౌలింగ్ వేయడానికి సిద్ధమయ్యాడు. ఆ సమయంలో క్రీజులో డారిల్ మిచెల్ ఉన్నాడు. బౌలింగ్ ఎదుర్కోవడానికి సిద్ధమైనప్పటికీ మిచెల్ పలుమార్లు క్రీజును వదిలి వెళ్లడం గమనార్హం. తారిక్ బౌలింగ్ చేసే ప్రతిసారి మిచెల్ వెనక్కి తగ్గి ఆపడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ పరిస్థితితో మైదానంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. ప్రతిసారి ఇలా బౌలింగ్ ఆపడంతో తారిక్, మిచెల్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అంపైర్లు కలగజేసుకుని ప్లేయర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తారిక్ బౌలింగ్ యాక్షన్‌పై వివాదం కొనసాగుతోన్న వేళ మిచెల్ ఇలా ప్రవర్తించడం మరింత చర్చకు దారితీసింది.వివాదాల నడుమ జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 182 పరుగుల స్కోర్ చేసింది. కెప్టెన్ రిలీ రోసో(53) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సౌద్ షకీల్(42), హసన్ నవాజ్(39) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చివరిలో జహందాద్ ఖాన్(21) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో జట్టు భారీ స్కోర్ దిశగా సాగింది. రావల్పిండి బౌలర్లలో బెన్ సియర్స్ మూడు వికెట్లతో రాణించాడు. ఛేదనలో రావల్పిండి జట్టు 121 పరుగులకే ఆలౌట్ అయింది.




## 15 ఏళ్ల కుర్రాడు అలా ఆడడం అద్భుతమే: భువనేశ్వర్ కుమార్

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. శుక్రవారం రాజస్థాన్ రాయల్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 202 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో మెరుపు వేగంతో 78 పరుగులు చేసి మ్యాచ్‌ను రాజస్థాన్ వైపు తిప్పాడు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. అతని బ్యాటింగ్ స్టైల్, షాట్ సెలెక్షన్ అందరినీ ఆశ్చర్యపరిచింది వైభవ్ ఇన్నింగ్స్‌పై ఆర్సీబీ బౌలర్ భువనేశ్వర్ కుమార్ కూడా ప్రశంసలు కురిపించాడు. పదిహేనేళ్ల కుర్రాడు అలా ఆడడం అద్భుతమని కొనియాడాడు. 'మా ఓటమికి ప్రధాన కారణం వైభవ్ సూర్యవంశీ దూకుడే. పదిహేనేళ్ల కుర్రాడు అద్భుతంగా ఆడాడు. ఈ విధంగా బ్యాటింగ్ చేయడం సాధారణ విషయం కాదు. ఇక్కడ ఎవరినీ తక్కువగా అంచనా వేయకూడదు. మ్యాచ్‌లో గెలిచేందుకు చాలా ప్రణాళికలు వేసుకున్నాం. కొన్ని క్యాచ్‌లు జారవిడిచాం. టీ-20 మ్యాచ్‌లో కొన్నిసార్లు ఇలా జరుగుతుంటాయి' అని భువీ అన్నాడు 'విజయం కోసం మేమేం చేయగలమో అంతా చేశాం. బయటి నుంచి చూస్తే ఒకలా ఉంటుంది (ఖీఖీ లబ ఖీఅః ఎఖఒ 2026). మైదానంలోకి దిగితే మరోలా ఉంటుంది. ఫాస్ట్ బౌలింగ్‌లో వైభవ్ మంచి షాట్లు కొట్టాడు. మాకు ఒకే ఒక లెఫ్టార్మ్ స్పిన్నర్ ఉన్నాడు. పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ వేయించాలనుకోలేదు. సుయాశ్ రూపంలో ఇంపాక్ట్ ప్లేయర్‌ను తీసుకునే అవకాశం లేకుండా పోయింది.





## అర్ధ శతకంతో అభిషేక్ విధ్వంసం.. భారీ స్కోర్ దిశగా సన్‌రైజర్స్




పంజాబ్ గడ్డ మీద సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ(74) శివాలెత్తిపోయాడు. సిక్సర్ల మోతతో పంజాబ్ కింగ్స్ బౌలర్లను బెంబేలెత్తించిన అభిషేక్ అర్ధ శతకంతో అదిరే ఆరంభమిచ్చాడు. ఓపెనర్ ట్రావిస్ హెడ్(38)సైతం మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో పవర్ ప్లోలోనే స్కోర్ 100 పరుగులు దాటింది. ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న ఈ ద్వయాన్ని ఎట్టకేలకు శశాంక్ సింగ్(2-20) విడదీశాడు.ముల్లన్‌పూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు దుమ్మురేపారు. పంజాబ్ కింగ్స్ బౌలర్ల భరతం పడుతూ అభిషేక్ శర్మ(74), ట్రావిస్ హెడ్(38)లు బౌండరీల మోత మోగించారు. వీరిద్దరి ఊచకోతతో ఆరు ఓవర్లకే స్కోర్ వంద దాటింది. ఈ జోడీని విడదీసేందుకు శశాంక్ సింగ్(2-20) చేతికి బంతి ఇచ్చిన శ్రేయాస్ అయ్యర్ ఫలితం సాధించాడు.శశాంక్ వేసిన 9వ ఓవర్లో హెడ్, అభిషేక్ ఔటయ్యారు. తొలి బంతికి బార్ట్‌లెట్‌కు హెడ్ దొరికిపోగా.. ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా సిక్సర్‌కు యత్నించిన అభిషేక్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సింగ్ చేతికి చిక్కాడు. దాంతో.. 122 వద్ద సన్‌రైజర్స్ రెండు బిగ్ వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం హెన్రిచ్ క్లాసెన్(16 నాటౌట్), కెప్టెన్ ఇషాన్ కిషన్(20 నాటౌట్)లు ఆడుతున్నారు. 13 ఓవర్లకు హైదరాబాద్ స్కోర్.. 160-2.

## పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో మరో వివాదం.. క్రీజ్ నుంచి పక్కకు వెళ్లిన కివీస్ బ్యాటర్..




ఇస్లామాబాద్: పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో మరో వివాదం చోటుచేసుకున్నది. క్వెట్టా గ్లేడియర్స్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌కు వ్యతిరేకిస్తూ.. రావాల్పిండి బ్యాటర్ డారెల్ మిచ్చెల్ క్రీజ్ నుంచి పక్కకు వెళ్లాడు. తారిక్ బౌలింగ్‌లో ఆడేందుకు మిచ్చెల్ అయిష్టత ప్రదర్శించాడు. రావాల్పిండి చేజింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బౌలర్ తారిక్ యాక్షన్‌పై గతంలోనూ కొందరు బ్యాటర్లు అనుమానాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. బౌలింగ్ చేసే క్రమంలో అతను క్రీజ్ వద్దకు వచ్చిన తర్వాత కాసేపు ఆగి ఆ తర్వాత బంతిని డెలివరీ చేస్తాడు. ఆ యాక్షన్ వల్ల కొందరు బ్యాటర్లు అతన్ని ఆడేందుకు ఇబ్బందిపడుతున్నారు.ఇక న్యూజిలాండ్ బ్యాటర్ డారెల్ మిచ్చెల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆ ఇబ్బంది ఎదుర్కొన్నాడు. తారిక్ వేసిన ఓ బంతిని ప్యాడిల్ స్వీప్ చేసిన మిచ్చెల్.. ఆ తర్వాత బంతి వేసే సమయంలో క్రీజ్ పక్కకు వెళ్లాడు. ఆ తర్వాత కూడా మరో బంతికి మిచెల్ అలాగే పక్కకు జరిగాడు. తారిక్ యాక్షన్ సరిగా లేదన్నట్లు మిచ్చెల్ అసహనం వ్యక్తం చేశాడు. ఆ సమయంలో అంపైర్ జోక్యం చేసుకుని బ్యాటర్‌తో మాట్లాడాడు. కానీ సౌద్ షకీల్ బౌలింగ్‌లో మిచ్చెల్ ఔటయ్యాడు. 61 రన్స్ తేడాతో రావల్పిండి జట్టు ఓటమిపాలైంది.

## బాల్ టాంపరింగ్‌ను చట్టబద్ధం చేయాలి.. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు

పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026లో బాల్ టాంపరింగ్ వివాదం దుమారం రేపుతోన్న విషయం తెలిసిందే. పాక్ ప్లేయర్లు ఫఖర్ జమాన్, షహీన్ అఫ్రిది, హారిస్ రవూఫ్ దీనిపై ఆరోపణలు ఎదుర్కొన్నారు. విచారణలో నిజాలు తేలడంతో ఫఖర్ జమాన్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం కూడా విధించారు. ఈ క్రమంలో క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసే విధంగా ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ డేవిడ్ మలాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. బాల్ టాంపరింగ్‌ను చట్టబద్ధం చేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి.'క్రికెట్ చరిత్రలో బాల్ టాంపరింగ్ అంశం కొత్తదేమీ కాదు. చాలా కాలంగా ప్లేయర్లు బాల్‌ను మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇది కూడా నైపుణ్యమే. కాబట్టి కొన్నిసార్లు దీనికి అనుమతినివ్వడంలో తప్పు లేదు. బయట నుంచి వేరే వస్తువులు ఉపయోగించకుండా కేవలం బాల్‌ను కొద్దిగా గీసి రివర్స్ స్వింగ్ పొందే అవకాశం ఇవ్వాలి. ఇది డెత్ ఓవర్లలో బౌలర్లకు మరింత సహకరిస్తుంది. ప్రస్తుత కాలంలో బ్యాటర్లు అత్యంత శక్తివంతంగా మారారు. దీంతో బౌలర్లకు సమతుల్యత కోల్పోయింది. ఎంత గొప్ప బౌలర్ అయినా బ్యాటర్లు ఫామ్‌లో ఉంటే పూర్తిగా చేతులెత్తే పరిస్థితి ఏర్పడింది. బాల్ కొద్దిగా కదిలేలా చేయగలిగితే మ్యాచ్‌లు మరింత ఉత్కంఠభరితంగా మారుతాయి' అని మలాన్ చెప్పుకొచ్చాడు.





# సినిమా



# 'కొరియన్ కనకరాజు' సాంగ్ ప్రోమో.. ఆ పదం క్రేజీగా ఉందే!




: మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కొరియన్ కనకరాజు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విభిన్నమైన కథలతో ప్రత్యేక గుర్తింపు పొందిన వరుణ్ తేజ్, ఈసారి కూడా కొత్త కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఆ సినిమా హారర్, కామెడీ అంశాలతో పాటు ఇండియన్- కొరియన్ కల్చర్ ఎలిమెంట్స్ తో రూపొందుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఆ మూవీ నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ కు సంబంధించిన ప్రోమో విడుదలైంది. కంసాహమ్ నీదా అనే ఆ పాట ప్రోమో సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. కొరియన్ భాషలో ధన్యవాదాలు అనే అర్థం వచ్చే ఆ పదాన్ని తెలుగు పాటలో యూజ్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఇదే ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రోమోలో వరుణ్ ఊర మాస్ లుక్ లో కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఆ పాటలో ఆయన స్టెప్పులు ఎనర్జీతో కనిపిస్తున్నాయి. అ లుక్ ఆయన గత సినిమాలతో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉందని చెప్పాలి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్ కొత్త మేకోవర్‌తో కనిపించనున్నారని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. వారి జోడీ కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మేర్లపాక గాంధీ సినిమాల్లో కనిపించే కామెడీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కొరియన్ కనకరాజులో కూడా ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ ఫామ్ లో ఉన్న సంగీత దర్శకుడు తమన్, కొరియన్ కనకరాజు ఫస్ట్ సింగిల్ కు మాస్ బీట్ తో కూడిన క్యాచీ ట్యూన్ అందించినట్లు ప్రోమో ద్వారా అర్థమవుతోంది. ఆ పాటను సిద్ శ్రీరామ్ ఆలపించడం మరో ప్రత్యేకత. తమన్ సంగీతం, సిద్ శ్రీరామ్ గాత్రం కలయికతో ఆ సాంగ్ మెప్పిస్తోంది. సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఆ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. ముఖ్యంగా టైటిల్ గ్లింప్స్ విడుదలైన తర్వాత సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక కంసాహమ్ నీదా పూర్తి లిరికల్ సాంగ్ ను ఏప్రిల్ 11న సాయంత్రం 4:05 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆ పాట విడుదలతో సినిమాకు మరింత హైప్ రావచ్చని వినికిడి. మొత్తంగా చూస్తే, వరుణ్ తేజ్ కెరీర్ లో మరో భిన్నమైన ప్రయత్నంగా కొరియన్ కనకరాజు మూవీ నిలవనున్నట్లు కనిపిస్తోంది. మరి చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. అదే సమయంలో నిర్మాతలు త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించి ప్రమోషన్స్ స్పీడప్ చేయడానికి సిద్ధమవుతున్నారు.

# పబ్లిక్ తో మృణాల్.. సరస్వతి నచ్చిందా లేక జూలియట్?



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ తెలుగులో తొలిసారి సీతారామం సినిమాతో సీతామహాలక్ష్మి పాత్రతో తెలుగు అభిమానుల హృదయాలను దోచుకుంది. మొదటి సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఆమె మళ్ళీ మళ్ళీ తెలుగులో అవకాశాలు అందుకుంది. అలా హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హాయ్ నాన్నతో సక్సెస్ అందుకుంది కానీ ఫ్యామిలీ స్టార్ తో బొక్క బోర్ల పడింది ఈ ముద్దుగుమ్మ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ఫలితంగా మిగతా భాషలలో దృష్టి పెట్టి ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసినా ఈమె మనసంతా తెలుగు ప్రేక్షకుల పైనే.. అలా మళ్లీ తెలుగు ప్రేక్షకులను పలకరించడానికి డెకాయిట్ రూపంలో మన ముందుకు వచ్చింది. శానిల్ డియో తొలి దర్శకత్వంలో అడివి శేష్ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా వచ్చిన చిత్రం డెకాయిట్. ప్రపంచవ్యాప్తంగా నేడు థియేటర్లలో విడుదలైన ఈ సినిమా అభిమానులను మెప్పించింది. ఇకపోతే చాలా కాలం తర్వాత మళ్లీ తనకు సక్సెస్ లభించడంతో పబ్లిక్ తో సందడి చేయడానికి నగరంలోని థియేటర్కు వచ్చింది మృణాల్ ఠాకూర్ . చిత్ర యూనిట్ తో పాటు హీరో అడివి శేష్ అలాగే మృణాల్ ఠాకూర్ ఆడియన్స్ తో ముచ్చటించారు. అందులో భాగంగానే సినిమా చూసి బయటకు వస్తున్న ఆడియన్స్ తో మృణాల్ ఠాకూర్ నేరుగా మాట్లాడారు. మీకు సరస్వతీ నచ్చిందా ? లేక జూలియట్ ? అంటూ అభిమానులను ప్రశ్నించింది.ఆడియన్స్ రియాక్షన్ ఇదే.. ఇక మృణాల్ ఠాకూర్ అడిగిన ప్రశ్నకు సినిమా చూసిన ఆడియన్స్ అందరూ జూలియట్ అంటూ గట్టిగా అరవడంతో ఆమె ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.. ఇకపోతే ఇందులో మృణాల్ ఠాకూర్ సరస్వతి అలియాస్ జూలియట్ అనే పాత్రలలో విభిన్నమైన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. ఇకపోతే సరస్వతిగా , జూలియట్ గా నటించి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె సరస్వతిగా కంటే జూలియట్ గానే ఎక్కువగా మెప్పించినట్లు ఇప్పుడు ఆడియన్స్ స్పష్టం చేశారు. ఏది ఏమైనా డెకాయిట్ సినిమాతో మృణాల్ హిట్ కొట్టింది అనే కామెంట్లు సోషల్ మీడియాలో వ్యక్తం అవుతున్నాయి. సినిమా విషయానికి వస్తే.. తక్కువ కులానికి చెందిన హరిదాస్ (అడివి శేష్) ను అగ్రకులానికి చెందిన సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్) ప్రేమిస్తుంది. అయితే ఈ కులం కారణంగానే వీళ్లిద్దరూ విడిపోతారు. ఈ క్రమంలోనే హరిని ఒక కేసులో అబద్ధపు సాక్ష్యం చెప్పి జైలుకి పంపిస్తుంది సరస్వతి. 13 ఏళ్ల పాటు జైల్లో గడిపిన తర్వాత హరి అక్కడి నుంచి పారిపోయి బయటకు వస్తాడు. ఇక తనను తప్పుడు సాక్ష్యంతో జైలుకు పంపించిన సరస్వతి మీద ఎలాగైనా పగ తీర్చుకోవాలని హరి అనుకుంటాడు. కానీ అప్పటికే సరస్వతి తన కుటుంబ సమస్యలతో సతమతమవుతూ ఉంటుంది . అటు సరస్వతికి ఇటు హరికి ఇద్దరికీ డబ్బు సమస్య వస్తుంది ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే సినిమా చూడాల్సిందే.. ఇక ఆ డబ్బు కోసం విడిపోయిన ఈ ఇద్దరు మళ్లీ కలుస్తారు.. ఆ తర్వాత ఏం చేశారు? ఏం జరిగింది? అసలు హరినీ సరస్వతి జైలుకెందుకు పంపించింది? చివరికి తన జూలియట్ కోసం హరి ఏం చేస్తాడు? అనేది ఈ సినిమా కథ .. ఇకపోతే రొటీన్ స్టోరీ అయినప్పటికీ దీనిని తెరపై చూపించే విధానంలో డైరెక్టర్ సక్సెస్ అయ్యారు అని చెప్పాలి. ఈ సినిమాతో మృణాల్ తన ఖాతాలో హిట్టు వేసుకుందనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి.

# చీరకట్టు సోయగాలతో మంత్రముగ్ధుల్ని చేస్తున్న కుషిత కల్లపు!



ఈ మధ్యకాలంలో చిట్టి పొట్టి బట్టలతో ఆకట్టుకునే అవసరం లేకుండానే సాంప్రదాయంగా ఒంటినిండా దుస్తులు ధరిస్తూ అందాలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు కొంతమంది హీరోయిన్స్ . ముఖ్యంగా రుక్మిణి వసంత్, అనుపమ పరమేశ్వరన్, రెజీనా కాసాండ్రా ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది హీరోయిన్లు చీర కట్టులో కనిపించే అభిమానులను మెస్మరైజ్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి కుషిత కల్లపు కూడా వచ్చి చేరింది. తాజాగా మరొకసారి సోషల్ మీడియాలో అభిమానుల హృదయాలను గెలుచుకుంది ఈ ముద్దుగుమ్మ తాజా ఇంస్టాగ్రామ్ పోస్టు ఈమెకు పెరుగుతున్న ప్రజాదారణకు నిదర్శనం అనడంలో సందేహం లేదు. తాజాగా చీర కట్టులో అందాలను ఆరబోస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లైట్ స్కై బ్లూ కలర్ చీర కట్టి మెరూన్ రెడ్ బ్లౌజ్ ధరించి నడుమును సన్నని గొలుసుతో ఫుల్ ఫిల్ చేస్తూ వెనుక నుంచి స్మైల్ ఇస్తూ షేర్ చేసిన ఫోటోలు అభిమానుల హృదయాలను ఒక్కసారిగా కొల్లగొట్టాయి. నీటి కొలను దగ్గర నిలబడి బ్యాక్ అందాలు చూపిస్తూ కుషిత షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే ఈ ముద్దుగుమ్మను ఇలా చూసేసరికి అభిమానులు కొత్త నేషనల్ క్రష్ అంటూ పిలుస్తున్నారు. ఇప్పటికే పలువురు భామలను బీట్ చేసి తన అందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది కుషిత. ముఖ్యంగా ఈమె స్మైల్ కి అభిమానులు ఫిదా అవుతున్నారు అనడంలో సందేహం లేదు.ఇక కుషిత తన ఇంస్టాగ్రామ్ ద్వారా ఇప్పటికే 11.2 లక్షల మంది ఫాలోవర్లతో బలమైన అభిమానాన్ని సొంతం చేసుకుంది . అటు సోషల్ మీడియాతో పాటు ఇటు తన నటన కెరియర్ లో కూడా రాణిస్తోంది . అందులో భాగంగానే ఇటీవల ఆహాలో ప్రసారమైన 3 రోజెస్ సీజన్ 2 లో కనిపించిన ఈమె అక్కడ తన అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకుంది. నీతోనే నేను, చాంగురే బంగారు రాజా వంటి చిత్రాలలో కూడా నటించింది. 2002 అక్టోబర్ 19న తెలంగాణ హైదరాబాదులో జన్మించిన ఈమె ఇంస్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్గా తన కెరియర్ను మొదలు పెట్టింది . ఇక ఆ తర్వాత నటిగా సినిమా ఇండస్ట్రీలోకి ప్రవేశించింది. సోషల్ మీడియా ద్వారా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. 2023లో నీతోనే నేను అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత చాంగురే బంగారు రాజా సినిమాతో మరింత దగ్గరైన ఈమె గత ఏడాది ఇండియన్ పీనల్ లా లో కనిపించి మెప్పించింది



# మోనాలిసా పెళ్లిలో ఊహించని మలుపు.. భర్త పై పోక్సో కేస్!



కుంభమేళాలో తన అందంతో, ఆకర్షణీయమైన కళ్లతో సోషల్ మీడియాను షేక్ చేసిన గిరిజన యువతి మోనాలిసా గుర్తుందిగా? ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే స్టార్ అయిపోయిన ఈమె, ఆ తర్వాత ఫర్మాన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే, తాజాగా ఈ ప్రేమ కథలో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఆమె మైనర్ అని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ తేల్చడంతో, ఈ వ్యవహారం కాస్తా పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది. ఇప్పుడు ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి.. మోనాలిసా పెళ్లి జరిగినప్పటి నుండి ఆమె వయస్సుపై అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డులను పరిశీలించగా, మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు స్పష్టమైంది. అంటే 2026 మార్చిలో పెళ్లి జరిగే నాటికి ఆమె వయస్సు కేవలం 16 ఏళ్ల రెండు నెలలు మాత్రమే. చట్ట ప్రకారం పెళ్లికి కావాల్సిన వయస్సు లేకపోవడంతో, ఆమె భర్త ఫర్మాన్ ఖాన్‌పై మహేశ్వర్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నకిలీ పత్రాలతో పెళ్లి కుట్ర: ఈ కేసులో మరో షాకింగ్ విషయం ఏమిటంటే, పెళ్లి కోసం మోనాలిసా పుట్టిన తేదీని మార్చి నకిలీ సర్టిఫికెట్లు సృష్టించారని దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు తప్పుడు ధృవీకరణ పత్రాన్ని చూపించి కేరళలోని నాయనార్ ఆలయంలో వివాహం చేసుకున్నారు. ఇక దీని వెనుక కొన్ని సంస్థల ప్రమేయం ఉందని, ఇది కేవలం ప్రేమ పెళ్లి మాత్రమే కాదని జాతీయ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. అంతర్జాతీయ స్థాయిలో తప్పుడు కథనాలను ప్రచారం చేసేందుకు చేసిన వ్యూహాత్మక ప్రయత్నంగా దీనిని కొందరు అభివర్ణిస్తున్నారు. 72 గంటల్లో ఛేధించిన మిస్టరీ: కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే ఒక కొలిక్కి తెచ్చింది. మహేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని అధికారులు ఆదేశించారు. ఇక మోనాలిసా తల్లిదండ్రులు తమ కుల ధృవీకరణ పత్రాలను సమర్పించడంతో ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన బాలిక అని కూడా నిరూపితమైంది. ఇక దీంతో తప్పుడు ఆధారాలతో మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నందుకు ఫర్మాన్ ఖాన్ ఇప్పుడు తీవ్ర చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అమాయకత్వం కాదు! ఒక ఫోటో ద్వారా వచ్చిన పాపులారిటీ మోనాలిసా జీవితాన్ని మార్చేస్తుందని అందరూ భావించారు. కానీ, చట్ట వ్యతిరేకమైన పెళ్లి ఆమెను వివాదాల్లోకి నెట్టింది. ప్రేమ పేరుతో మైనర్ బాలికల వయస్సును మరుగున పెట్టి చేసే ఇలాంటి పెళ్లిళ్లు ఎంత ప్రమాదకరమో ఈ ఘటన నిరూపిస్తోంది. ఇక సోషల్ మీడియా స్టార్‌గా మారిన యువతి ఉదంతం, చట్టానికి ఎవరూ చుట్టాలు కారని మరోసారి గుర్తుచేసింది. ఇప్పుడు ఈ కేసు కోర్టులో ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

# మొత్తానికి షారుక్ ఖాన్ తప్పించుకున్నాడు

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' వసూళ్లతో సునామీ సృష్టించినా పరిశ్రమలోని అగ్ర హీరోలైన ఖాన్లు, కపూర్లు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. తోటి నటుడి ఇంతటి భారీ విజయాన్ని సాధిస్తే కనీసం సోషల్ మీడియాలో కూడా అభినందించలేదనే విమర్శలు నెటిజన్ల నుండి వెల్లువెత్తాయి. హృతిక్ రోషన్ మినహా బాలీవుడ్ దిగ్గజాల మధ్య ఉన్న విభేదాలే దీనికి కారణమని పుకార్లు షికారు చేస్తున్న తరుణంలో షారుక్ ఖాన్ ఒక్కసారిగా రంగంలోకి దిగి ఆ విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసారు. ధురంధర్ 3 సక్సెస్ వేడుకలో రణవీర్ సింగ్‌ను కలిసిన షారుక్ ఖాన్ ఆయన్ని ఆత్మీయంగా హత్తుకోవడమే కాకుండా రణవీర్ బుగ్గలను నిమిరి తన ప్రేమను చాటుకున్నారు. ఈ ఒక్క దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో షారుక్ తనపై వస్తోన్న విమర్శల నుండి చాకచక్యంగా తప్పించుకున్నట్లు అయింది. మాటలతో కాకుండా తన ప్రవర్తనతో రణవీర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటి పరిశ్రమలో అంతా సవ్యంగానే ఉందనే సంకేతాన్ని ఆయన పంపారు. సాధారణంగా బాలీవుడ్‌లో కొత్త తరం నటులు భారీ విజయాలు సాధించినప్పుడు సీనియర్ స్టార్లు స్పందించ కపోవడం వల్ల ఈర్ష్య, పోటీ అనే కోణాలు వెలుగులోకి వస్తాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**